విత్తన కంపెనీపై చర్యలు తీసుకోవాలి

ఏడీకి వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

ములుగురూరల్, నవంబర్ 2 : రైతులకు నకిలీ వరి విత్తనాలు అం దించిన కంపెనీలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు శనివారం ములుగులో ఏడీకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని కన్నాయిగూడెం గ్రామంలోని రైతులకు 140 రోజులకు పంట వస్తుందని చెప్పి రైతులతో ఒప్పందం చేసుకొని, ఆ మని సీడ్ విత్తనాలను ఏజెంట్ విక్రయించాడని తెలిపారు. 50ఎకరాల్లో 11మంది రైతులు దీన్ని సాగు చేయగా పంట 90 రోజులకే చేతికి వచ్చిందన్నారు. చుట్టూ ఉన్న వరి పంట పొలాలు ఇంకా చేతికి రాకపోవడంతో పంట కోసేందుకు వీలు లేకుండా పోయిందని, ఇటీవల కురిసిన వర్షాలకు మొత్తం నేలమట్టమైందని తెలిపారు. ఈ మేరకు సంబంధిత కంపెనీపై చర్యలు తీసుకొని నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు కొర్ర రాజు, కన్నాయిగూడెం మాజీ సర్పంచ్ అల్లం సదానందం, రైతులు పావురాల భిక్షపతి, ఎండీ రహీమ్, గొల్ల రఘు, దబ్బకట్ల రమ, అజ్మీరా రాజు, దబ్బకట్ల సారంగపాణి, అల్లం రాజు, అల్లెం రాకేశ్, సంతోశ్ పాల్గొన్నారు.

విష్ణును ఆదర్శంగా తీసుకోవాలి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్రసత్యనారాయణ రావు

విష్ణును సన్మానిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

కృష్ణ కాలనీ, నవంబర్ 2 : జిల్లాలోని నిరుద్యోగులు విష్ణును ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సింగరేణి ఫిట్టర్ ఉద్యోగ పరీక్షలో రాష్ట్రంలో 3వ ర్యాంకు సాధించిన భూపాలపల్లి జిల్లాకు చెందిన ఓరుగంటి విష్ణును శనివారం ఎమ్మెల్యే గండ్ర తన క్యాంపు కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనే 3వ ర్యాంకు సాధించడం మన జిల్లాకే గర్వకారణమన్నారు. కార్యక్రమంలో పీసీసీ మెంబర్ చల్లూరి మధు, కౌన్సిలర్ కురిమిళ్ల రజితా శ్రీనివాస్, ముంజాల రవీందర్ గౌడ్, యూత్ నాయకులు అజ్మీరా తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇండ్లే టార్గెట్..

- తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడుతున్న దొంగలు
- పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలంటున్న గ్రామస్తులు

తాళం పగలగొట్టి చోరీకి పాల్పడ్డ ఇల్లు

గణపురం, నవంబర్ 2 : తాళాలు వేసి ఉన్న ఇండ్లే టార్గెట్‌గా చేసుకొని దొంగలు రెచ్చిపోతున్నారు. ఇటీవల నాగబీధిలో జరిగిన దొంగతనం విషయం మరువక ముందే శుక్రవారం రాత్రి మండల కేంద్రానికి చెందిన ఎస్‌కే షాబుద్దీన్ ఇంట్లో గుర్తు తెలియని దుండగులు తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. షాబుద్దీన్ ఇంటికి తాళం వేసి వ్యాపార నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లారు. ఇదే అదునుగా చూసుకొని కొందరు గుర్తు తెలియని దుండగులు ఇంటికి వేసి ఉన్న తాళాలను పగలగొట్టి ఇంట్లోకి చొరబడ్డారు. శనివారం ఉదయం షాబుద్దీన్ బంధువు ఎండీ అమ్జద్‌ఖాన్ ఇంటికి వచ్చి చూడగా తాళం పగలగొట్టి ఉండడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. కాగా, మండల కేంద్రంలో తాళాలు వేసి ఉన్న ఇండ్లను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న దుండగులపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచాలని, నిత్యం గస్తీ పెంచి తమను కాపాడాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

ADMISSIONS

★Regular/One Sitting Admissions DMPHA(M), DOM, DMIT, DOA, DDIALY, DANS, GNM, B.Sc Nursing, BPham, B.Sc Agri @ 8500903904, 9493903904, 9515137392.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED

jobs Apply Now!

★Supervisors, Sales Exicutives, Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.
NT-339365-All

★Wanted Experienced Staff for Car/Bike Cleaning Services. Contact Immediately Mobile No.: 9347481888.
NTW-000

TO-LET

★Commercial Building 3 Floors + Penthouse for Rent, Beside Akshaya Hotel, Jangaon. Ph: 8099573388.
NT-98831

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ధాన్యం సేకరణ, సీఎంఆర్‌కు సహకరించాలి

కలెక్టర్ టీఎస్ దివాకర

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దివాకర

ములుగురూరల్, నవంబర్ 2 : ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ వాన కాలం ధాన్యం సేకరణ, సీఎంఆర్ సకాలంలో చెల్లించేందుకు జిల్లా రైస్ మిల్లర్లు సహకరించాలని కలెక్టర్ టీఎస్. దివాకర కోరారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్‌జీతో కలిసి జిల్లా రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యం సేకరణ, సీఎంఆర్ విషయంలో పలు మార్పులు తీసుకువచ్చిందన్నారు. సన్న రకానికి రూ.500 బోనస్ ఇవ్వడం, మిల్లర్లకు మిల్లింగ్ చార్జీలు పెంచడం, సీఎంఆర్ కేటాయింపునకు మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించడం వంటివి ఉన్నాయన్నారు. ఈ విషయాలను ఇప్పటికే మిల్లర్లకు తెలియజేశామని, వీటిని దృష్టిలో ఉంచుకొని మిల్లర్లు సాధ్యమైనంత వరకు ధాన్యం సేకరణ, డెలివరీ, సీఎంఆర్‌లో సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ధాన్యం కేటాయించిన 10 రోజుల్లో బ్యాంకు గ్యారెంటీ సమర్పించేందుకు అండర్ టేకింగ్ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు బాదం ప్రవీణ్ మాట్లాడుతూ సీఎంఆర్ సకాలంలో చెల్లించేందుకు మిల్లర్లకు అవసరమైన వసతులు కల్పించాలని, బ్యాంకు గ్యారంటీ అండర్ టేకింగ్ సమయాన్ని 15రోజులకు పెంచాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ట్రాన్స్‌పోర్టు బిల్లులు, మిల్లింగ్ చార్జీలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, బియ్యం చెల్లించే శాతాన్ని తగ్గించాలని మిల్లర్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ మిల్లులకు ధాన్యం పంపించిన 15 రోజుల్లో బ్యాంకు గ్యారంటీ సమర్పించేందుకు సమ్మతించారు. తక్షణమే అండర్ టేకింగ్‌లు ఇవ్వాలని కలెక్టర్ కోరగా, రైస్ మిల్లర్లు అక్కడికక్కడే సమర్పించారు. మిగతా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఆర్డీవో వెంకటేశ్, జిల్లా పౌర సరఫరాల అధికారి ఫైజుల్ హుస్సేనీ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి, ఎల్‌డీఎం జయప్రకాశ్, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీలో ఏర్పాట్లు పూర్తి చేయాలి

మెడికల్ కళాశాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ దివాకర అన్నారు. జిల్లా కేంద్రంలోని నూతన మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. క్లాస్ రూమ్స్, లెక్చర్ హాల్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రూమ్, లైబ్రరీ, ల్యాబ్, హాస్టల్, మెస్, టాయిలెట్స్‌లో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తరగతులకు కావాల్సిన వసతి సౌకర్యాలను సమకూర్చాలని సిబ్బందికి సూచించారు. తరగతులను ప్రారంభించిన తర్వాత ఎలాంటి సమస్య రాకుండా చూడాలని ఆదేశించారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ మోహన్‌లాల్, వైద్యులు, సిబ్బంది, డీపీఆర్వో రఫీక్ ఉన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న కలెక్టర్

తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ శనివారం హనుమకొండ కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల రిజర్వేషన్ కల్పనపై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర పాల్గొన్నారు. ఈ మేరకు బీసీ కమిషన్ చైర్మన్‌తో పాటు సభ్యులకు స్వాగతం పలికి, మొక్కను అందించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన అభిప్రాయాల సేకరణలో పాల్గొని జిల్లా నుంచి వచ్చిన వినతులను బీసీ కమిషన్ సభ్యులకు వివరించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

చిట్యాల, నవంబర్ 2 : రాష్ట్ర స్థాయి కబడ్డీ, సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలకు చిట్యాల మోడల్ స్కూల్ ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులు ఎంపికైనట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వాసాల వెంకటేశ్వర్లు తెలిపారు. హనుమకొండలోని జేఎన్‌ఎస్‌లో నిర్వహించిన అండర్-17 బాల, బాలికల పోటీల్లో కబడ్డీ విభాగంలో నాగబెల్లి సిద్ధూ, సాఫ్ట్ బాల్ విభాగంలో బొల్లవేణి అనూష గెలుపొంది రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారిని శనివారం పాఠశాలలో ప్రిన్సిపాల్‌తోపాటు అధ్యాపకులు ధనలక్ష్మి, సమీరా, ఆయేషా, శివప్రసాద్ రాజు, పీఈటీ జంగపెల్లి సమ్మయ్య, ఎండీ కలీం పాషా, శ్రీకాంత్, రామస్వామి, రాజు, సాగర్ అభినందించారు.

మహాముత్తారం ఉన్నత పాఠశాలలో..

మహాముత్తారం : మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు అండర్-19 సైక్లింగ్ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు హెచ్ఎం లావుడ్యా ప్రకాశ్‌నాయక్ తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్-19 సైక్లింగ్ పోటీలలో ఏనుగు చేగువేరా, శశివర్ధన్, రవిచంద్రన్, అశ్విన్ ప్రతిభ చూపి, ఈనెల 4,5 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు హాజరు కానున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ జ్యోతి, సీనియర్ ఉపాధ్యాయులు హట్కర్ దేవ్ సింగ్, జాటోత్ రామ్ సింగ్, రజని, మంజుల, రఘుపతి రెడ్డి, జయ మధుకర్‌రావు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ అశోక్

గోగుపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఏటూరునాగారం, నవంబర్ 2 : మండలంలోని గోగుపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ కూనూరు అశోక్ శనివారం ప్రారంభించారు. రైతులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దళారులకు విక్రయించొద్దని ఆయన సూచించారు. నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో గౌరమ్మ, డైరెక్టర్ వంగపండ్ల రవి, రైతులు, సిబ్బంది అహ్మద్ పాషా, యాదగిరి, రాంబాబు, చంద్రారెడ్డి, కుమార్, శ్రీరాములు, శేఖర్‌రెడ్డి, మల్లారెడ్డి, భూపాల్, వెంకన్న పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

ముగుళ్లపల్లి, నవంబర్ 2 : సైబర్ నేరాలపై ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని ఎస్సై అశోక్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ఎంజేపీ పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దన్నారు. సైబర్ నేరానికి గురైతే 1930 టోల్‌ఫ్రీ నంబర్ ఫోన్ చేసి రిపోర్ట్ చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయం

ఏటూరునాగారం, నవంబర్ 2 : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోలీసులు పనిచేస్తున్నారని ఎస్సై తాజుద్దీన్ తెలిపారు. మండలంలోని పస్కాపురంలో శనివారం గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దీంతో గ్రామంలో డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సమస్య ఉన్నట్లు గ్రామస్తులు వివరించారు. అలాగే, గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని విన్నవించారు. తమకు డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించాలని పలువురు యువకులు కోరారు. ఆర్టీఏ అధికారులతో మాట్లాడి ఇప్పించేలా చర్యలు తీసుకుంటామని ఎస్సై హామీ ఇచ్చారు. గ్రామస్తులు శివ, మంజుల, రాజ్‌కుమార్, రాములు, సూర్యం పాల్గొన్నారు.

గిరిజన బాలికల డిగ్రీ కళాశాలకు న్యాక్ బీ గ్రేడ్

ఏటూరునాగారం, నవంబర్ 2 : మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల డిగ్రీ కళాశాలకు న్యాక్ బీ గ్రేడ్ గుర్తింపు ఇచ్చినట్లు ప్రిన్సిపాల్ రాధిక తెలిపారు. గత నెల 23, 24 తేదీల్లో న్యాక్ బృందం కళాశాలను సందర్శించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు న్యాక్ బృందం పలు అంశాలను పరిగణనలోకి తీసుకుని బీ గ్రేడ్ ప్రకటించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా న్యాక్ బృందానికి అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు.

'ప్రైవేట్ దవాఖానపై చర్యలు తీసుకోవాలి'

కాటారం, నవంబర్ 2 : మండలకేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ దవాఖానపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఆ దవాఖానలో హై డోస్ మెడిసిన్ ఇవ్వడంతోపాటు అధిక ధరలు తీసుకుంటున్నట్లు ఆరోపించారు. దవాఖాన నిర్వాహకులపై చర్యలు తీసుకోకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

వీసీలో పాల్గొన్న జిల్లా అధికారులు

కృష్ణ కాలనీ, నవంబర్ 2 : భూపాలపల్లి జిల్లాలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్షించారు. ఈ కాన్ఫరెన్స్‌కు ఐడీఓసీ కార్యాలయం నుంచి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డీఎం రాములు, డీసీవో వాలియా నాయక్, డీఆర్డీవో అవినాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలుపై తీసుకోవాల్సిన చర్యల గురించి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ అధికారులు పాల్గొన్నారు.

మోటర్‌కు మరమ్మతు చేయించాలి

శ్వేతకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

గోవిందరావుపేట, నవంబర్ 2 : మండలంలోని పస్రా శ్మశాన వాటికలో మోటరు పనిచేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మరమ్మతు చేయించాలని సీపీఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి కోరారు. ఈ మేరకు పస్రా జీపీ కార్యాలయంలో కార్యదర్శి శ్వేతకు శనివారం వినతిపత్రం అందజేశారు. ముందుగా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జీపీ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పస్రా సమీపంలో ఎర్రకుంట శ్మశాన వాటికలో రెండు నెలల నుంచి మోటర్ పనిచేయకపోవడంతో దహన సంస్కారాలకు వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే మోటర్‌ను రిపేరు చేయించాలని, రాజీవ్‌కాలనీ, అభ్యుదయ కాలనీ, ఎస్సీ కాలనీ, మొద్దులగూడెం గ్రామాల్లో రహదారులకు ఇరువైపుల చెత్తాచెదారాన్ని తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్, మురళి, చంద్రారెడ్డి, కవిత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'మెడికల్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకోవాలి'

కృష్ణకాలనీ, నవంబర్ 2 : కాటారం పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ మౌనికపై కఠిన చర్యలు తీసుకోవాలని కాటారం మండలంలోని బొప్పారం గ్రామానికి చెందిన హరిత శనివారం డీఎంహెచ్‌వో డాక్టర్ మధుసూదన్‌కు ఫిర్యాదు చేశారు. బాధితురాలు హరిత మాట్లాడుతూ మూడు రోజుల క్రితం తాను నిండు గర్భిణిగా డెలివరీ కోసం కాటారం పీహెచ్‌సీలో చేరగా మెడికల్ ఆఫీసర్ మౌనిక డెలివరీకి కొంత సమయం పడుతుందంటూ పురిటి నొప్పులు వచ్చేవరకూ ఎదురు చూడాలని కాలయాపన చేసిందన్నారు. డాక్టర్‌తో పాటు హాస్పిటల్ సిబ్బంది కూడా తనను ఇబ్బందులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. నొప్పులు భరించలేక పోతున్న తనకు హింసాత్మకమైన వైద్యం అందించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. చివరకు తన పాప ప్రాణం తీసి, తనను భూపాలపల్లి పట్టణంలోని 100 పడకల దవాఖానకు తరలించారని చెప్పారు. అప్పటికీ తన పరిస్థితి విషమంగా ఉండడంతో ఇక్కడి డాక్టర్, సిబ్బందే బతికించారని తెలిపారు. కాటారంలోనే ఉంటే అక్కడి డాక్టర్ మౌనిక, సిబ్బంది తన ప్రాణం కూడా తీసేవారని బోరున విలపించారు. డాక్టర్ మౌనిక, సిబ్బంది కారణంగానే ప్రజలకు ప్రభుత్వ దవాఖానలపై నమ్మకం పోతోందని, తన బిడ్డ ప్రాణాలు తీసిన ఆమెతోపాటు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వోను కోరారు.

'రామప్ప'లో భక్తుల సందడి


రామప్పలో పూజలు చేస్తున్న భక్తులు

వెంకటాపూర్, నవంబర్ 2 : పాలంపేటలోని రామప్ప దేవాలయం దీపావళి సెలవులతో పాటు, కార్తీక మాసం ప్రారంభం కావడంతో శనివారం భక్తులు, పర్యాటకులతో సందడిగా మారింది. పలు రాష్ట్రాల పర్యాటకులు, విదేశీయులు, అధికారులు, రాజకీయ నాయకులు సందర్శించారు. ఆలయంలోని స్వామివారికి అర్చకులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్ పూజలు చేసి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. టూరింజ్ గైడ్స్ ఆలయ చరిత్ర, శిల్పకళ విశేషాలను వివరించారు. పర్యాటకులు శిల్పాలను ఫొటోలు తీసుకుంటూ ఉల్లాసంగా గడిపారు. కాగా, మామిడి, మారేడు చెట్ల కింద మహిళలు దీపాలు వెలిగించి పూజలు చేశారు.

ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయాలి

కన్నాయిగూడెం, నవంబర్ 2 : ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు భీరెడ్డి సాంబశివ పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో ఎండీ ఇబ్రహీంపాషా ఆధ్వర్యంలో సీపీఎం ప్రథమ మహాసభను నిర్వహించారు. ముఖ్య అతిథిగా సాంబశివ పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసమస్యలను గాలికి వదిలేసి, ప్రశ్నించే గొంతులపై ఉక్కుపాదం మోపుతున్నాయని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలు హామీతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు గడుస్తున్నా ఇప్పటివరకూ ఒక్క గ్యారెంటీని పూర్తి అమలు చేయలేదన్నారు. హైడ్రా, మూసీ అభివృద్ధి పేరుతో నిధులను దుర్వినియోగం చేస్తూ ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రత్నం రాజేందర్, జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ దావుద్, మండల నాయకులు రామారావు, సురేశ్, సడవలి, భద్రయ్య, రం జిత్, ధర్మయ్య, సత్యం, రవీందర్, రాంబాబు, నారాయణ, పవన్ పాల్గొన్నారు.

ఆలయాల్లో కార్తీక శోభ

కాళేశ్వరం, నవంబర్ 2 : పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం సందడి మొదలైంది. శనివారం నుంచి కార్తీక మాసం ప్రారంభం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వేలాది సంఖ్యలో భక్తులు కాళేశ్వరం దేవస్థానాన్ని దర్శించుకున్నారు. త్రివేణి సంగమం గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి, అనంతరం ముక్తీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు దేవస్థానం ఆవరణలో కార్తీక దీపాలు వెలిగించి దీపారాధన చేశారు.

కాళేశ్వరం: తులసి చెట్టు వద్ద కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

హేమాచల క్షేత్రంలో..

మంగపేట : మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే స్వామి వారికి అర్చకులు స్వామివారికి తిలతైలాభిషేక క్రతవు జరిపి, ప్రత్యేకంగా నూతన వస్త్రాలు, పూలదండలతో అలంకరించారు. గుట్టకు చేరుకున్న భక్తులు చింతామణి జలధారను సందర్శించి, గర్భగుడిలో స్వామివారిని దర్శించుకున్నారు.

మంగపేట : మల్లూరు ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ములుగు డీటీవోగా శ్రీనివాస్

ములుగురూరల్, నవంబర్ 2 : ములుగు జిల్లా ట్రాన్స్‌పోర్టు అధికారిగా బరగడి శ్రీనివాస్ శనివారం విధుల్లో చేరారు. గతంలో ఇక్కడ పని చేసిన సిరాజుద్దీన్ అక్టోబర్‌లో ఉద్యోగ విరమణ పొందగా ఆయన స్థానంలో శ్రీనివాస్ బదిలీపై వచ్చారు. 2023లో జిల్లాలో ఆర్టీవో కార్యాలయం ఏర్పడిన తర్వాత తొలి ఆర్టీవోగా శ్రీనివాస్ పనిచేశారు. ప్రస్తుతం బదిలీపై జిల్లాకు డీటీవోగా వచ్చారు.

అంతర్జాతీయ కరాటే పోటీలకు వర్ధిని సేన

టేకుమట్ల, నవంబర్ 2 : మండలంలోని పంగిడిపల్లి గ్రామానికి చెందిన శాస్త్రాల సరిత-తిరుపతి దంపతుల కూతురు వర్ధిని సేన శాస్త్రాల ఈ నెల గోవాలో జరిగే అంతర్జాతీయ కరాటే పోటీలకు ఎంపికయ్యారు. వర్ధిని సేన హనుమకొండలో 9వ తరగతి చదువుతూ కరాటే పోటీలో రాణిస్తూ మంచిర్యాల, ఖమ్మం, కరీంనగర్, వరంగల్‌లో నిర్వహించిన పోటీల్లో కర్ర సాములో ఇప్పటికే ఎన్నో పతకాలు సాధించింది. ఈ నెల 7 నుంచి 10 వరకు జరిగే 24వ ఫస్కా అంతర్జాతీయ కరాటే పోటీలకు 14 ఏళ్ల విభాగంలో ఎంపికైంది. దీంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఎస్సెస్సీలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

కృష్ణకాలనీ, నవంబర్ 2 : భూపాలపల్లి జిల్లాలోని 157 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి ముద్దమల్ల రాజేందర్ శనివారం ఒక ప్రకటనలో ఆదేశించారు. జిల్లాలో 10వ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసులు ఈనెల 4నుంచి సాయంత్రం 4:15 నుంచి 5:15 వరకు అదనంగా ఒక గంట సేపు నిర్వహించాలని, ఈ క్లాసులు డిసెంబర్ 31 నాటికి సిలబస్ పూర్తి చేయాలన్నారు. ప్రత్యేక తరగతులకు అందరూ విద్యార్థులు హాజరయ్యేలా హెచ్ఎంలు చూడాలని సూచించారు. జిల్లాలో సంబంధిత